ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

- పాలన గపతితో నిమజ్జనం ప్రారంభం
- అంబరాన్నంటిన సంబరాలు
- రాంబోట్ల దేవాలయ విగ్రహానికి ప్రత్యేక పూజలు
- సిరి, సంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి: కలెక్టర్

వినాయక ఘాట్ వద్ద విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. నగరంలో దాదాపు 2000 విగ్రహాలకు ప్రతిష్టించారని సమాచారం. మూడోరోజు నుంచే నిమజ్జనం ప్రారంభమైనప్పటికీ తొమ్మిదో రోజు అత్యధిక విగ్రహాలకు నిమజ్జనం చేశారు. మంగళవారం ఉదయం నుంచే పలువీధుల నుంచి వినాయక విగ్రహాలను ఊరేగింపుగా వినాయకఘాట్ వైపు తరలించారు. రాంబోట్ల దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు , అధికారులు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి సాగనంపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు అందరూ సిరి, సంపదలతో ఉండేలా చూడాలని వేడుకున్నారు. రాంబోట్ల దేవాలయంలో గణనాథుడి లడ్డు వేలం పాటలో రూ.2లక్షల 6వేలకు డాక్టర్ బైరెడ్డి శబరి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం రాంబోట్ల దేవాలయం ప్రాంగణంలో కర్నూలు మరాఠ సేవ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి డాక్టర్ ఎస్పి కృష్ణకాంత్, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ఎస్పి కృష్ణకాంత్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ బైరెడ్డి శబరి, 44వ వార్డు కార్పొరేటర్ శ్వేతారెడ్డి పాల్గొన్నారు.

పాలనా గణపతితో నిమజ్జనానికి శ్రీకారం

కలెక్టరేట్ ఆవణలో ఏర్పాటు చేసిన పాలనా గణపతితో నిమజ్జనానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా కలెక్టర్ తల్లితండ్రులు గుమ్మళ్ళ బలరామయ్య, రిటైర్డ్ ఐఎఎస్ సుగుణ నిమజ్జనానికి సాగనంపిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కర్నూలు నగరంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన పరిపాలన గణపతితో ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ తర్వాత అంత ఘనంగా కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకుంటామన్నారు. ముందుగా కెసి కెనాల్‌కు నీరు రావేమో అనుకున్నామని, ఇప్పుడు నీరు కూడా వచ్చినందున మరింత విజయవంతంగా వినాయక నిమజ్జనం జరుపుకొనుటకు అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా ఈరోజు కర్నూలు నగరంలో సుమారుగా 2000 విగ్రహాలు నిమజ్జనం అవ్వబోతున్నాయని అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిగా పరిపాలన గణపతి నిమజ్జనం జరిగిన తర్వాత మిగిలిన విగ్రహాల నిమజ్జనం జరుగుతాయన్నారు.

నిమజ్జనం సాగిందిలా....

గణేష్ నిమజ్జనం 3.15 నిమిషాలకు పాలన గణపతితో నిమజ్జనం ప్రారంభమైంది. వినాయక ఘాట్‌లో ముందుగా ధ్వజారోహణకు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కలెక్టర్ సృజన, ఎస్పి కృష్ణ కాంత్ ,కమిషనర్ భార్గవ తేజ, నగర మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, కెడిసిసిబి ఛైర్మన్ ఎస్వి విజయ మనోహరి,మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి,18 వార్డు కార్పొరేటర్ సత్యనారాయణమ్మ ,డాక్టర్ బైరెడ్డి శబరి, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి నాయకులు డాక్టర్ మోక్షేశ్వరుడు, కాలింగి నరసింహ వర్మ, కగ్గోలు హరీష్ బాబు, రంగస్వామి, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం నిర్వహించారు. అనంతరం రాంబోట్ల దేవాలయం విగ్రహానికి నిమజ్జనం చేశారు. ఆ తరువాత అన్ని విగ్రహాలకు నిమజ్జనాన్ని చేశారు. దాదాపు సాయంత్రం 7 గంటల సమయానికి 600 విగ్రహాల దాకా 7 ఘాట్లలో నిమజ్జనం చేసినట్టు ఉత్సవ సమితి నాయకులు తెలిపారు. నగరంలో నిమజ్జనం అంగరంగవైభవంగా పండగ వాతావరణంలో పిల్లలు పెద్దలు మహిళలు కోలాటాలు ఆడుతూ సంబరాలతో వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తాగునీటిని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నిమజ్జనం బుధవారం ఉదయం వరకు నిర్వహించే అవకాశం ఉంది.మత్స్య శాఖ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు విధుల్లో ఉండి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడ ఎలాంటి కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

వినాయక విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే, తదితరులు

, కోలాట బృందంతో కదం కలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

నెరవేరని ముఖ్యమంత్రి హామీ

- టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కలేనా?

పత్తికొండ టమెటా మార్కెట్

ప్రజాశక్తి-పత్తికొండ

విత్తనం నుంచి పంట చేతికి వచ్చేంతవరకు రైతు భరోసా కేంద్రాల ద్వారానే సేవలు అందిస్తామని మాటలు స్వయాన ముఖ్యమంత్రివి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటలు అమలుకు నోచుకోవా అని పత్తికొండ నియోజకవర్గం రైతులు ప్రశ్నిస్తున్నారు. జూన్ ఒకటో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పత్తికొండ పట్టణంలో రైతు భరోసా బటన్‌నొక్కిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రైతులకు చిరకాల కోరిక అయినా పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ' కలెక్టర్ సృజనమ్మ గారు రెండు నెలల లోపు టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఫౌండేషన్ ఏర్పాటు చేయాలి' అని ఆమెకు సూచించారు. ఆయన మాటలు ఇప్పటికీ కార్యరూపందాల్చలేదని బహిరంగానే చర్చించుకుంటున్నారు. పత్తికొండ రెవిన్యూ డివిజన్‌లో పత్తికొండ, దేవనకొండ, తుగ్గలి,ఆస్పరి, మద్దికేర, ఆలూరు మండలాల్లోని రైతులు టమోటాను ఎక్కువగా సాగు చేస్తారు. గతంకంటె తగ్గింది... ఈ సారి సుమారుగా 3 వేల ఎకరాలలో టమోటా పంట సాగు చేశారు. ఏటా టమోటా ధరలు పతనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కూలిపోతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రజలకు మభ్యపెడుతూ ఓట్లు వేయించుకోవడానికి మాట ఇస్తున్నారు.. అధికారం చేపట్టిన తర్వాత టమాటా జ్యూస్ ఫ్యాక్టరీని తుంగలో తొక్కుతున్నారు. ఎకరా టమోటా పంటను సాగు చేయడానికి మొక్క దశ నుండి పంట పండించి కోత వచ్చేంతవరకు సుమారుగా రూ.50వేల పెట్టుబడి అవుతుంది. రైతులు పంటను కోత కోసి మార్కెట్ కి తీసుకొని వస్తే ధరలు పూర్తిగా పతనం కావడంతో లబోదిబోమంటున్నారు. కిలో రూ.2 నుంచి పలకడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నారు. పెట్టుబడి రవాణా కూలీ ఖర్చులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టమోటా రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని రైతు సంఘం నాయకులు విమర్శిస్తున్నారు. కూరగాయల ధరలు పెరిగినప్పుడు తగ్గినప్పుడు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఆగస్టు,సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో టమోటా ధరలు నేలచూపు చూడడంతో రోడ్లపై పంట పొలాల్లో వదిలేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకష్టాలను దృష్టిలో ఉంచుకొని టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నాణ్యత లేదని కొనుగోలు చేయడం లేదు

- రైతు ఆంజనేయులు, తుగ్గలి మండలం రాతన గ్రామం

టమోటా నాణ్యత లేదని కొనుగోలు చేయడం లేదని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారస్తులను బతిమిలాడితే కొనుగోలు చేశారని టమోటా పంటను కోత కోసి 20 గంపలు మార్కెట్‌కు తెస్తే 80 రూపాయలతో కొనుగోలు చేశారన్నారు.

గిట్టుబాటు కావడం లేదు: సురేంద్ర ఎద్దులదొడ్డి..

టమోటా పంటను సాగు చేసి కోత కోసి మార్కెట్‌కు తీసుకొని వస్తే వ్యాపారులు కిలో రూ. 2 కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి రవాణా కూలీ ఖర్చులు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలి.

సిఎం మాటకు విలువలు లేదా

- సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి

స్వయాన సీఎం జగన్మోహన్ రెడ్డి పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ రూ.10 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయాలని చెప్పిన మాటలను అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టమోటా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అక్టోబర్ 1న విజయవాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాల వేడుకల గోడపత్రికను మంగళవారం ఆ సంఘం నేతలు ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు, సహ అధ్యక్షుడు రవికుమార్ ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా నాయకులు ఇబ్రహీంలు కలిసి ఆవిష్కరించారు. కె. సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యను పరిరక్షించేందుకు యుటిఎఫ్ పోరాడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేసిన సంఘం యుటిఎఫ్ మాత్రమే నన్నారు. అక్టోబర్ 1న విజయవాడలో జరుగుతున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సంబరాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎపి రైతు సంఘం నేత రామకృష్ణపై పోలీసుల దాడి

- 2వ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ప్రజాసంఘాల నిరసన
- చర్యలు తీసుకుంటామని సిఐ హామీతో ఆందోళన విరమణ

రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదటు ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పై ట్రాఫిక్ పోలీసులు దాడి చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మంగళవారం సుమారు నాలుగు గంటల సమయంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ తన ఇంటి వద్ద నుంచి కిసాన్ ఘాట్ వైపు బయలుదేరారు. కిసాన్ ఘాట్ వైపు వెళ్లేందుకు వేసిన హంద్రీ బ్రిడ్జి వద్ద అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు పరమేశ్వర్లు అడ్డుకున్నాడు. సదరు కానిస్టేబుల్‌తో మాట్లాడుతుండగానే వెనుక వైపు నుంచి దుర్భాషలాడుతూ వచ్చిన కానిస్టేబుల్ నాగరాజు రామకృష్ణ పై చేయి చేసుకున్నాడు. తనను ఎందుకు కొట్టుతున్నారని ప్రశ్నించిన రామకృష్ణను మమ్మల్ని ఎదురు ప్రశ్నిస్తావా అంటూ బూతులు మాట్లాడుతూ కొట్టుకుంటూ జీపులో ఎక్కించి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రైతు సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని పోలీసుల దాడిని నిరసిస్తూ స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ నేపథ్యంలో 2 టౌన్ సిఐ స్టేషన్ వద్దకు చేరుకొని అక్కడి నుండి తొలగిపోవాలని దురుసుగా మాట్లాడడంతో ప్రజాసంఘాల నాయకులకు పోలీసులకు మధ్య ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న సదరు కానిస్టేబుల్ నాగరాజు మద్యం సేవించినట్లు సమాచారం. కానిస్టేబుల్‌పైను మద్యం పరీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. చివరికి ఘటనపై విచారించి తగిన న్యాయం చేస్తానని సిఐ శ్రీనివాసులు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నిర్మల, కెవి.నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, రాజశేఖర్, రాముడు, విజయ్, నరసింహ,గురుశేఖర్ .నగేష్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం ఖండన

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణపై అకారణంగా చేయిచేసుకున్న పోలీసులను సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. నిత్యం తప్పులు చేసే అసాంఘిక శక్తులను పట్టించుకోని పోలీసులు క్రమశిక్షణతో ఉన్న ఒక నాయకుడిపై చేయిచేసుకోవడం అనాగరిక చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్యంతాగి డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్లు పద్దతిగా ఉండేవారిని టార్గెట్ చేయడం సరికాదన్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ పరమేశ్వర్, మరో కానిస్టేబుల్ నాగరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహంవద్ద అంగన్‌వాడీల నిరసన

హక్కులను హరిస్తున్న ముఖ్యమంత్రి : సిఐటియు

ప్రజాశక్తి -సి బెళగల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మికుల హక్కులను హరిస్తున్నారని, ఉద్యమాలంటే వణుకు పుడుతోందని సిఐటియు డివిజన్ నాయకులు జె. మోహన్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ లోని అంబేద్కర్ సర్కిల్‌లో అంగన్వాడీ కార్యకర్తలు మండల అధ్యక్షులు అనంతమ్మ సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మద్దతుగా నిలిచి మాట్లాడుతూ అంగన్వాడీలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. యాప్‌ల పేరుతో వెట్టి చాకిరీ, రాజకీయ వేధింపులు తగదని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తే నిర్భంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. సిఐటియు కార్యకర్తలు సంటెన్న, రంగన్న, అంగన్వాడీ కార్యకర్తలు మిరియమ్మ, రాదమ్మ, సునందమ్మ, మహేశ్వరీ, లీలావతి, యశోద, మణెమ్మ పాల్గొన్నారు.

మైపర్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూల్ నగరంలోని ఎ.క్యాంపులో గల మదర్ తెరిసా ఫార్మసీ కళాశాల, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళ వారం వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక ఘాట్‌లో మైపర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వైద్య శిబిరంతోపాటు మంచినీటి సౌకర్యాన్ని వినాయక ఘాటుకు వచ్చే సందర్శకుల కోసం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మైపర్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ శిబిరాన్ని ప్రారంభించారు. మందులను పంపిణీ చేయడం ఎంతో మందికి ఇది ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమన్నారు. దీనిని ప్రతి సంవత్సరం చేపట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కుమార్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ శిబిరాన్ని కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ , మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి సందర్శించి అధ్యాపకులను, విద్యార్థులను అభినందించి ఆదిమూలపు సురేష్‌ను, విద్యార్థులను అభినందించారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టుకు నిరసన

కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఎఐటియుసి ధర్నా

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు, ఎఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం గాంధీ విగ్రహం సమీపంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సిఐటియు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు పి. నిర్మల, న్యూ సిటీ కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, ఓల్డ్ సిటీకార్యదర్శి మారెళ్ళరామాంజనేయులు, ఎఐటియుసి అంగన్వాడీ సంఘం రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ జిల్లా కార్యదర్శి మునెప్ప, రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా విజయవాడలో పోరాటం చేయడానికి వెళుతుండగా ఎక్కడికక్కడ రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో, ఇళ్ల దగ్గర అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. పోలీసుల అరెస్టులను చేదించి విజయవాడకు చేరుకొని పోరాటం చేస్తున్న మహిళలను నిర్దాక్షిణ్యంగా ఈడ్చుకుంటూ లాక్కెల్లి పోలీసువ్యాన్‌లో వేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం చాలా దుర్మార్గమన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి జీతాలు అడుగితే అరెస్టులు లాఠీ చార్జి చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నెలకు రూ.26 వేలు చెల్లించాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అంగన్వాడీలో తమ హక్కుల కోసం పోరాట బాట పడితే ప్రభుత్వం పరిష్కరించకుండా అణచివేయాలని చూడడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయ్, సిఐటియు నగర నాయకులు కె. సుధాకరప్ప, జి.ఏసు, లక్ష్మయ్య, బి.రామకృష్ణ, ఆర్.కృష్ణ, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, ఆటో యూనియన్ ఓల్డ్ సిటీకార్యదర్శి మహమూద్ , చిన్న వ్యాపారస్తుల సంఘం న్యూ సిటీ కార్యదర్శి ఎస్, మహమ్మద్ రఫీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, ఎఐటియుసి జిల్లా నాయకులు మహేష్ పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఐలమ్మ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేసి ఆమె ఆశయాలను కొనసాగించాలని ఎపి రజక వత్తిదారుల సంఘం న్యూ సిటీ కార్యదర్శి సి.శేషాద్రి, ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు చెప్పారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని కర్నూలు నగరంలో కార్మిక కర్షక భవనంలో సి. జయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్ర పటానికి నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సి శేషాద్రి. సిహెచ్. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ ఈతరం మనం చరిత్ర గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాలని, పోరాట పటిమతో రజకులకు ఘన కీర్తిని సంపాదించి పెట్టిన మన రజక వీర వనిత చాకలి ఐలమ్మ చరిత్ర ఆంధ్ర, తెలంగాణలకే కాక యావత్ భారతదేశంలో ఉన్న రజకులకు గర్వకారణం అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1919 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో వీర వనిత చాకలి ఐలమ్మ జన్మించారు. నల్లగొండ జిల్లా జనగామ తాలూకా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నరసయ్య తో 14 సంవత్సరాల వయసులో వివాహం చేశారు. ఆమె వివాహం అనంతరం భర్తతో పాటు కలిసి ఆనాటి భూస్వాములు ప్రజలపై దాడులు చేస్తున్న నిజాం నవాబుకు సంబంధించిన రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె ప్రజలను ఐక్యం చేసి పోరాటంలో పాల్గొన్నారన్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో పాలకుర్తి విసునూరు దేశ్‌ముఖ్ నరసింహారెడ్డి ఎదుర్కొని వారి దగ్గర ఉన్న ధనం, భూములను పెద్ద ఎత్తున పేదలకు పంపిణీ చేయడంలో ఆమె కృషి ఉందన్నారు. భూమికోసం భుక్తి కోసం స్వాతంత్రం కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనమందరం కూడా తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. కర్నూల్ న్యూ సిటీ కమిటీ సభ్యులు మద్దిలేటి, రమణ, హరి, వీరేష్, పాల్గొన్నారు.

డిజెలతో దద్దరిల్లిన నగరం
తెరుచుకున్న మద్యం షాపులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గణేష్ నిమజ్జన మహోత్సవం సందర్భంగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు బేఖాతరయ్యాయి. ఈ నిబంధనలను అమలు చేయడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్న విమర్శలు పలువురు నుంచి వినిపించాయి. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించటలో భాగంగా వినాయక నిమజ్జనోత్సవంలో డిజె సౌండ్ సిస్టంలను వినియోగించరాదని హైకోర్టు ఉత్తర్వులను ఇచ్చిన సంగతి తెలిసిందే. మంగళవారం నగరంలో నిర్వహించిన వినాయక విగ్రహ శోభాయాత్రలో డిజెలు సౌండ్ లతో నగరం దద్దరిల్లింది. కొంతమంది యువత డిజేల ముందు మద్యంతాగి మైమరచి చిందులేశారు. మరీ కొంతమంది యువత పూటుగా తాగి రోడ్డుపైనే పడిపోయిన దృశ్యాలు కనిపించాయి. నిమజ్జనానికి రెండు రోజులు ముందుగానే మద్యం అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా ప్రయోజనం లేదు. కొన్ని మద్యం షాపులు తెరిచే ఉంచారు. నిమజ్జనం సందర్భంగా బుధవార్‌పేటలో రాత్రి 8 గంటలనుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నలిపివేశారు.

ట్రాఫిక్ మళ్లింపుతో ప్రయాణికులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వినాయక నిమజ్జనం సందర్భంగా ఆర్‌టిపసి బస్సులను నగరంలోకి అనుమతించకుండా బస్టాండ్ నుండి హైవే మీదుగా రింగ్ రోడ్డు నుండి నంద్యాల చెక్‌పోస్టు మళ్లించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. చాలామంది డ్రైవర్లు చుట్టూ తిరిగిపోక నంద్యాల చెక్‌పోస్టు నుండే ఆత్మకూరు నందికొట్కూరు బస్సులను వెనక్కి తిప్పుకొని రావడంతో నగరంలోని ప్రజలంతా చెక్‌పోస్టు వరకు రావాల్సి వచ్చింది. నగరంలోని ప్రజలు కాలినడకన సిక్యాంప్ వచ్చి అక్కడి నుండి ఆటోలకు రూ.50 ఇచ్చి చెక్‌పోస్టుకు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పిల్లలతో ప్రయాణం చేసే వారు వయోవృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పలుచోట్ల ఉచిత భోజనాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూలు నగరంలోని స్థానిక పెద్ద మార్కెట్ నందు, బుధరపేట దగ్గర,గణేష్ నిమజ్జనం సందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజ్‌విహార్ సెంటర్‌లో మాజీ మంత్రి కెఇ.ప్రభాకర్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి వచ్చే వారికి ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు.

మరోసారి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర వక్ఫ్ బోర్డు మెంబర్‌గా కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ పదవికి ఆయన ఎన్నిక కావడం ఇది రెండవసారి. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్

కరువు శాశ్వత నివారణకు వేదవతిని నిర్మించాలి

సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు నియోజకవర్గ కరువు శాశ్వత నివారణకు వేదవతి రిజర్వాయర్ నిర్మాణమే పరిష్కారం అని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.ఎస్.రాధాకృష్ణలు పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో మైన అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంతంలో వర్షాధార పంటలను పండిస్తున్న రైతులకు సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోవడం నాశనం అవ్వడం, తాగేందుకు నీరు లేకపోవడం, సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల కొరకు శాశ్వత కరువు నివారణ కొరకు గూళ్యం గ్రామం నందు ప్రవహించే వేదవతి నది రిజర్వాయర్ నిర్మిస్తే 80 వేల ఎకరాలకు సాగు నీరు, 253 గ్రామాలకు తాగునీరు అందించవచ్చు అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ ద్వారా 2007లోనే 8 టిఎంసిలతో రెండు రిజర్వాయర్‌లు నిర్మిం చాలని అప్పటి ప్రభుత్వానికి నివేదికలు పంపినామన్నారు. ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని, గత టిడిపి ప్రభుత్వంలో రూ.1925 కోట్లతో వేదవతి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే ఇప్పటి ప్రభుత్వం నిధులను కుదించి 3.5 టిఎంసిలతో రెండు రిజర్వాయర్ల నిర్మిస్తామని రూ.1600 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపిందన్నారు. రిజర్వాయర్ నిర్మించే మెఘ కంపెనీకి రూ.100 కోట్లు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం చేతులెత్తేసిం దన్నారు. నియోజకవర్గానికి అన్ని వనరులు ఉన్న ఉపయోగించుకోలేని ప్రభుత్వాలు, పాలకులు ఉన్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ప్రభుత్వం వేదవతి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి 8 టిఎంసిలతో రిజర్వాయర్ నిర్మించి ఆస్పరి మండలానికి కూడా సాగు, తాగునీరు అందించాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పి.హనుమంతు, కెపి. నారాయణస్వామి, మండల నాయకులు షాకీర్, ఈరన్న, నాగరాజు, రత్నమ్మ, మైన, గోవర్ధన్ పాల్గొన్నారు.

వైసిపికి రోజులు దగ్గర పడ్డాయి : టిడిపి

ప్రజాశక్తి - విలేకరులు

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.

మంత్రాలయం : తప్పు చేయని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో నూకలు దగ్గరపడ్డాయని టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చంద్రబాబు అరెస్టును నిరసనగా మేము సైతం అంటూ స్థానిక రాఘవేంద్ర సర్కిల్లో 15వ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో పెద్దకడుబూరు మండలం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు కూర్చున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఏ తప్పు చేయని మా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం వైసిపి తుగ్లక్ పాలనకు నిదర్శనం అన్నారు. వైసిపి చేస్తున్న నియంతత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో మీకు తగిన బుద్ధి ప్రజలు చెపుతారని హెచ్చరిం చారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో, నియోజకవర్గం లోనూ టిడిపిదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ దీక్షలో పెద్దకడూబురు మండలం క్లస్టర్ ఇన్ చార్జ్ లు నరవ రమాకాంత్ రెడ్డి, బాబురావు, మండల కన్వీనర్ బసలదోడ్డి ఈరన్న, ఆర్ టి యస్ కన్వీనర్ దశరధిరాముడు, టౌన్ అధ్యక్షులు కురువ మల్లికార్జున, మీ సేవా ఆంజనేయులు, బోగ్గుల నరసన్న, తలారి అంజీ, నరసన్న, మహదేవ్, హనుమన్న, బెల్లమయ్య, ముని, పెద్దయ్య, మల్దకల్, యోహాను, యంకన్న, ముక్కరన్న, తోపాటు అన్ని గ్రామాలు నాయకులు కార్యకర్తలు దీక్షలో కుర్చున్నారు. ఈ దీక్షకు మద్దతుగా టిడిపి నియోజకవర్గ పరిశీలకులు శివబాల టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, అశోక్ రెడ్డి,బూదూరు మల్లికార్జున రెడ్డి, ఏసేబు, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాత్ రెడ్డి, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,పవన్ కూమర్, ఈరన్న,నరసింహ రెడ్డి,గవిగట్టు ఈరయ్య, ప్రభాకర్ రెడ్డి, గుండేష్, ఉసేని, యస్ సి సెల్ నాయకులు మారెప్ప, యోబు, నల్లా రెడ్డి, సత్యన్న గౌడ్, హనుమంతు, టి యన్ యస్ ఎఫ్ మండల అధ్యక్షులు సుధ సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు సంఘీభావం తెలిపారు.



మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

భవ్య శ్రీ హత్యపై స్పందించక పోవడం సిగ్గుచేటు

- టిడిపి నియోజకవర్గ పరిశీలకులు శివబాల

బిసి విద్యార్థిని భవ్య శ్రీని అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనపై వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించిక పోవడం సిగ్గుచేటని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు శివబాల విమర్శించారు. స్థానిక రాఘ వేంద్ర సర్కిల్లో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణపై మంత్రి మంత్రి రోజా మాట్లాడు కుండా అసెంబ్లీలో ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బాబును విడుదల చేసే వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.

ఎమ్మిగనూరు : చంద్ర బాబు ను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, అన్నారు. సోమప్ప సర్కిల్‌లో 14 రోజు నిరాహార దీక్షలను బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. అనంతరం బీవీ జయనాగేశ్వర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాము లు మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుందర్ రాజు, మిఠాయి నరసింహులు, కొండయ్య చౌదరి, రామదాసు గౌడ్, దయాసా గర్, మునీర్, రామకృష్ణ నాయుడు, రంగస్వామి గౌడ్, కటారి రాజేంద్ర, దామ నరసింహులు, బంద నవాజ్, శాబీర్,పార్ల పల్లి మల్లికార్జున, బోయ రంగన్న, నజీర్, అల్తాఫ్, మురళి రెడ్డి, కొండన్న గౌడ్, శంకర్ గౌడ్, డీలర్ ఈరన్న, దాదా వలి,నాగేష్ ఆచారి, శిల్పి భాస్కర్, సలీం, సలాం, గౌస్, ఈశ్వర్, యు రవి, కృష్ణతేజ నాయుడు, పాల్గొన్నారు. **గోనెగండ్ల:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని కోరుతూ గోనెగండ్ల మండల తెలుగు యువత ఆధ్వర్యంలో మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో జల దీక్ష నిరసన తెలిపారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు రంగస్వామి నాయుడు మాట్లాడుతూ కక్ష సాధింపుతోనే వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారని, త్వరలోనే చంద్రబాబు స్వచ్ఛంగా విడుదల అవుతారని అన్నారు. తెలుగు యువత నాయకులు పిల్లిగుండ్ల జయపాల్, రమేష్ ఆచారి, చిన్ననేలటూరు హరికృష్ణ, గోవర్ధన్ నాయుడు, రామకృష్ణ, శ్రీను, అబూబక్కర్, షేక్షావలి, నీలకంత, రాజు, ఖాసిం పాల్గొన్నారు. **ఆదోని :** చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆదోనిలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసుకున్న న్యాయ దేవత వేషధారణ ముందు కాపాడాలంటూ టిడిపి శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు మాట్లా డారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టించడం అన్యాయమన్నారు. నాయకులు రంగస్వామి నాయుడు, తిమ్మప్ప, ఆరెకల్ రామకృష్ణ, బసాపురం రామస్వామి, వెంకటేష్ ,మల్లి మారుతి నాయుడు విరుపాపురం స్వామినాథ ఉన్నారు. **అంబేద్కర్ విగ్రహం వద్ద..** టిడిపి సీనియర్ నాయకులు చేపట్టిన రిలేదీక్షలు 15వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రాహుఫ్ మాట్లాడారు. ఏ తప్పు చేయని చంద్రబాబుని అక్రమ అరెస్టు చేయడం దారుణం అన్నారు. ఫక్రుద్దీన్ సోమసేకర్ రెడ్డి,శేక్ష వలి, అంజి ఉన్నారు. **ఆలూరు :** చద్రబాబును అక్రమ అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యం అని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం చంద్ర బాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా ఆలూరు కోర్టు ముందు టిడిపి న్యాయవాదులు 'మేము సైతం బాబు కోసం' అంటూ నిరాహారదీక్ష చేపట్టారు. న్యాయవాదులకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ కోట్ల సుజా తమ్మ పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబు కడిగిన ఆణి ముత్యంలా బయటికి వస్తాడన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వాయుజీవోత్తమ రావు, శేక్షవలి, ప్రవీణ్ కుమార్ ,కె.రవి,సిద్ధప్ప,జ్యోతి,ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే బివి

గోనెగండ్ల : జల దీక్ష చేపట్టిన తెలుగు యువత

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి : సిపిఐ

ప్రజాశక్తి - విలేకరులు

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, రైతుల, వ్యవసాయ కార్మికుల వలసలు ఆపాలని సిపిఐ పిలుపు మేరకు మంగళవారం ఆయా మండ లాల తహ శీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. **ఆదోని :** కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే అజయ్ బాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లుబావి రాజు అధ్యక్షత ఆదోని మున్సిపల్ మైదానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్ట పరిహారం తక్షణమే ఇవ్వాలని, రైతులు తీసుకున్నటువంటి బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని తదితర డిమాండ్లతో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. **ఆలూరులో** సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏపి రైతుసంఘం తాలుకా కార్యదర్శి హెూతురప్పలు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసిల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.

సబ్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు

ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ,రైతులు పి. రంగన్న, రామాంజనేయులు, తిమ్మన్న, భీమన్న, ఓబులేసు, రాజు, బండయ్య, కాంతప్ప, నాగరాజు పాల్గొన్నారు. **దేవనకొండ:** సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు స్థానిక సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి, తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఆలూరులో..

మండల అభివృద్ధే ధ్యేయం

- జడ్పిటిసి బూసినే వీరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేది నా జీవితాశయం అని జడ్పిటిసి, పంచాయతీరాజ్ వింగ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బూసినే వీరుపాక్షి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి జెడ్పిటిసి స్వగృహంలో జెడ్పిటిసిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వెన్నంటే ఉండి ఆదరిస్తున్న మండల ప్రజలకు, తనకు సహకారం అందిస్తున్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. మండల అభివృద్ధి మొదటి ప్రాధాన్యత అంశమన్నారు. పశ్చిమ ప్రాంతంలో చిప్పగిరి మండలం వెనుకబడిందని, కొన్ని సందర్భాలలో పనులు లేక పక్కన ఉన్న అనంతపురం జిల్లా గుంత కల్లుకు బేల్దారి పనులకు వెళుతుండడం చూసి మన ప్రాంతంలోనే ఏవైనా పరిశ్రమలు స్థాపించిన పక్షంలో ఇక్కడనే పనులు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఇంటికి నవరత్నాలలో భాగంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయన్నారు. గతంలో వైద్యం, విద్య కొరకు ఏ ముఖ్య మంత్రి చేయలేని పనులను సిఎం జగన్ మోహన్ రెడ్డి వాటి రూప రేకులు మార్చుటకు నిధులు వరద పారించారన్నారు. ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలనే ఆకాంక్షతో ఎన్నో మార్పులు చేర్పులు తీసుకొచ్చిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలలోన్లూ మరల జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకొంటే అన్ని రాష్ట్రాల కంటే రాష్ట్రం అన్ని రంగాలలో మొదటి స్థానం నిలబెడతారన్నారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బూసినే వీరుపాక్షికి పూలదండ వేస్తున్న అభిమానులు

కర్ణాటక మద్యం స్వాధీనం

అక్రమ మద్యం విక్రయదారులతో సెబి సిబ్బంది

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండల పరిధిలోని కోటేకల్ గ్రామ సమీపంలో గ్రానైట్ క్వారీ కు వెళ్ళే రోడ్డులో కర్ణాటక మద్యం టేట్రా ప్యాకెట్లను ఎమ్మిగనూరు సెబ్ సిఐ జయరామ్ నాయుడు అధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక సెబ్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలను సిఐ జయరామ్ నాయుడు వెల్లడించారు. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామానికి చెందిన జలవాడి సంజీవయ్య, బంద్రు మహదేవయ్య, ఎమ్మిగనూరు మండలం కే తిమ్మాపురం గ్రామానికి చెందిన బీ రంగస్వామి లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 30 కర్ణాటక మద్యం బాక్షులను, 2880 టేట్ర ప్యాకెట్ ఉన్నట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు 150000 రూపాయిలు ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో సెబ్ ఎస్ఐ ఓ సోమ శేఖర్రావు, హెడ్ కానిస్టేబుల్ గౌస్ రబ్బానీ,గోపాల్, కానిస్టేబుల్స్ రామచంద్రుడు, నరసింహ రెడ్డి,రాధమ్మ,భారత్ పాల్గొన్నారు.

స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కౌతాళం

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని ఆ సంఘం సీనియర్ నాయకులు కృష్ణ మూర్తి, జిల్లా సహ అధ్యక్షురాలు జీవిత, ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు కోరారు. మంగళ వారం ఏరిగేరి జడ్పీ హైస్కూల్ ఆవరణంలో హెచ్ఎం రమేష్ నాయుడు సమక్షంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 1974 ఆగస్టు 10వ తేదీన ఏర్పడి 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరాలు అడుగిడుతోం దన్నారు. వచ్చేనెలలో విజయ వాడలో ప్రారంభమయ్యే స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకల సంబరాలను జయప్రదం చేయాలన్నారు. అన్ని కేడర్ల వారిని ఐక్యపరచి ఒకే గొడుగు కిందికి తీసుకుని వచ్చి అందరి హక్కుల కోసం పోరాడుతున్న ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా, హుస్సేన్, మంగరాజు భాస్కర్, రామకృష్ణుడు, వెంకటేశులు, సుధాకర్,లింగన్న, రంగన్న, రంగారెడ్డి, రాము, భాగ్యమ్మ, మాధురి లీలావతి, శారద, నందిని, కుసుమాంజలి, విద్యావతి జయశ్రీ, జయ రాణి ఉన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి - హోళగుంద

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం అని రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మడివాళా మాచయ్య స్వామి గుడి దగ్గర చాకలి ఐలమ్మ గారి జయంతి సభను హెూళగుంద రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతం త్ర్యం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ ఈతరం మనం చరిత్ర గుర్తుపెట్టుకొని, ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగయ్య, లక్ష్మన్న, నాగరాజు, మల్లికార్జున, మల్లి కరెంట్ రవి, రాజా, రామకృష్ణ, హనుమేష్, నగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

దళితుల విద్యుత్ బకాయిలు రద్దు చేయాలి : జనసేన

ప్రజాశక్తి - ఆదోని

దళితులకు విద్యుత్ బకాయిలను రద్దుచేసి ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని జనసేన పార్టీ మండల నాయకులు తాహేర్ వలి డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని డివిజన్ విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎడిఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాహేర్‌వలి, పులి రాజు మాట్లాడుతూ దళితులకు విద్యుత్ బిల్లులు చెల్లించమని ఒత్తిడి చేయడం ఆపాలన్నారు. ఆదోని మడలంలోని చిన్న పెండేకల్ గ్రామంలోని దళిత కాలనీల్లో ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలపేడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క దళితులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతునే వేల రూపాయల విద్యుత్ బిల్లు బకాయిలు ఉన్నాయని చెల్లించాలని లేనిపక్షంలో ఇలానే విద్యుత్ తొలగిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, చిన్న నరసన్న, చిన్నదానప్ప, చిన్న హనుమం తు, ఠాగూర్, రామాంజనేయులు, కర్రన్న, పెద్ద ఆంజనేయ, కేశన్న, త్కిన్న, చిరంజీవి, రవి, ప్రవీణ్ కుమార్, ఉల్లిగప్ప, నగేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ట్రాన్స్కో ఏడీఈకి వినతిపత్రం ఇచ్చిన నాయకులు

పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ రెడ్డి

30 మంది కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేస్తామని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి, న్యాయవాది కే లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో పట్టణానికి చెందిన 29 వ వార్డుకు చెందిన యువకులు పట్టణ కాంగ్రెస్ నాయకుడు గణేష్, ఎల్లారెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి లక్ష్మి నారాయణ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు దేశ ప్రజలు అభిమానాన్ని చూరగొన్నాడన్నారు. భవిషత్తులో కాంగ్రెస్‌లోకి అనేక చేరికలు ఉంటాయన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకొని వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళి,ఖాజా, కామయ్య, ఎల్లారెడ్డి,గణేష్ పాల్గొన్నారు.

పంట నమోదు ఎడిఎ పరిశీలన

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని గుల్యం, హాలహర్వి గ్రామాలలో నిర్వహిస్తున్న పంట నమోదును ఏడిఏ సునీత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూట్యూబ్‌లో రైతు సంబంధించిన ఆర్‌బికే ఛానల్ పంటలకు సంబంధించిన అన్ని విషయాలు వస్తాయని రైతులు వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మనోజ్, గురుమూర్తి, ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు

పంట నమోదును పరిశీలిస్తున్న ఏడిఎ

జగనన్న సురక్ష సర్వే పరిశీలన

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కుంకనూరు, ఈదుల దేవరబండ గ్రామాల్లో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేని వైద్యాధికారులు విజయ్ కుమార్, అరుణ జ్యోతి, హతుఅల్లా మంగళవారం పరిశీలించారు. సర్వేలో భాగంగా రోగ బాదితులను పరీక్షించి వారికి జగనన్న సురక్ష టోకన్లను అందించి హెల్త్ క్యాంప్ తేదీలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. మలేరియ సబ్ మానిటీ అధికారి సాయిబాబా సూపర్ వైజర్స్ రంగ స్వామి, శ్రీధర్, ఆరోగ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టోకన్ను అందజేస్తున్న వైద్య అధికారులు

గర్భిణులకు పోషకాహారం అందించాలి

ప్రజాశక్తి - ఆస్పరి

గర్భిణీలు,బాలింతలు,పిల్లలకు పోషకాలతో కూడినటువంటి ఆహారాన్ని అందించాలని సిడిపిఓ నిర్మల దేవి అన్నారు. మంగళవారం పోషకాహార మసోత్సవాలలో భాగంగా ఆస్పరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలతో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మూలింటి రాధమ్మ పాల్గొన్నారు. ఈ సంద్భంగా వారు పోషకాహారం,. చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్స్ గర్భిణీలు, బాలింతలు,పిల్లలకు ప్రభుత్వం నుండి వచ్చే పాలు, గుడ్లు సక్రమంగా అందించాలని లేని పక్షంలో అంగన్వాడిలపై చర్యలు తీసుకుంటామని తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్స్ పద్మావతి,సునీత, శివలింగమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ నిర్మలాదేవి

'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని ఎమ్మిగనూరు తాలూకా తెలుగునాడు విద్యార్థి సంఘం (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైష్ణవి, నారాయ ణ, సిద్దార్థ కాలేజీలలో విద్యార్థులతో కలిసి బాబుతో నేను కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అక్రమ అరెస్టుపై విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సురేంద్ర రెడ్డి, రంజిత్ కుమార్, వెంకటగిరి నాయుడు పాల్గొన్నారు.

నవోదయలో 11వ తరగతి ప్రవేశాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

జవహర్ నవోదయ విద్యాలయలలో 11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ మంగళవారం తెలిపారు. ఈనెల 16 నుండి ప్రారంభమైన దరఖాస్తులు అక్టోబర్ 31 వరకు గడువు ఉందని తెలిపారు. అభ్యర్థులు https://navodaya.gov.in ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు.

శ్రీ మఠం హుండీ ఆదాయం లెక్కింపు పూర్తి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినట్లు శ్రీ మఠం మేనేజర్ వెంకటేష్ జ్యోషి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు సమాచారం అందించారు. సెప్టెంబర్ నెలలో రాఘ వేంద్రస్వామి దర్శనార్థమై శ్రీ మఠానికి వచ్చిన భక్తులు మొక్కుబడి రూపంలో ఇచ్చిన కానుకలను దేవాదాయ శాఖ అధికారులు, శ్రీ మఠం అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. 34 నాలుగు రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా నగదు రూపంలో 3,82,59,389 రూపాయలు రాగా బంగారం 53 గ్రాములు వెండి 1200 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

ఫాగింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కోసిగి

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు దోమల బెడదకు గురికాకుండా ఉండేందుకు ఫాగింగ్ చేస్తున్నట్లు కోసిగి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమారి అయ్యమ్మ తెలిపారు. మంగళవారం కోసిగి గ్రామపంచాయతీ వార్డులలో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ముందస్తుగా ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, వర్షపు నీళ్లు ఇంటి ముందర నిలువకుండా చ సుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మండల ఇన్చార్జి మురళీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫాగింగ్ చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు మాణిక్య రాజు, యువ రాజేష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - హోళగుంద

అఖిల భారత విద్యార్థి సమాఖ్య 30వ జాతీయ మహాసభలు ఈనెల 28వ తేదీ నుండి అక్టోబర్ 1 వరకు బీహార్ రాష్ట్రంలోని బెగుసరాయ్‌లో జరుగనున్నాయని మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీరంగ కోరారు. మంగళవారం జాతీయ మహాసభ కరపత్రాలను ఇంగళదహాల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగ, మండల కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యలపై, ఉద్యోగాల భర్తీ కోసం పోరుకు సిద్ధమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ మండల ఉపాధ్యక్షులు అజయ్ విద్యార్థులు నరసింహ రమేష్ అనిల్ రెహమాన్ నవీన్ శరత్ బాబు శేఖర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు

కలెక్టరేట్ ముట్టడి

- గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నం - అడ్డుకున్న పోలీసులు
- నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం, తోపులాట - జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
- ప్రతి నియోజవర్గంలో మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలి - ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నేతలు డిమాండ్

కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యారంగం, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత మారింది. పోలీసులకు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు మధ్య తోపులాట, వాగ్వివాదం చోటు చేసుకుంది. విద్యార్థులు కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్ళడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డు కున్నారు. దీంతో అప్రాంతమంతా ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. చివరకు త్రీ టౌన్ సిఐ నరసింహులు డిఆర్ఒ పుల్లయ్యను ఆందోళన వద్దకు పిలుచుకువచ్చారు. దీంతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు శాంతించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఒకు అందజేశారు. అంతకు ముందు జరిగిన ధర్నాలో ఎఫ్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డక్క కుమార్, నిరంజన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు శేఖర్, లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శివ మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 21 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు జిల్లాలోని 29 మండలాలు తిరిగి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. కొత్తగా ఏర్పాటైన నంద్యాల జిల్లాలో ప్రభుత్వ యూని వర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారని, ఫీజులు కట్టుకోలేక మహిళలు చదువులు మానేస్తున్నారన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రయివేట్ యాజమాన్యం హాస్టళ్లు నడుపుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేరని, నేటి ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, రెగ్యులర్ వార్డెన్ ఏర్పాటు చేసి వంట మనిషి, వాచ్మెన్, ట్యూటర్లను ప్రభుత్వం నియమించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, మెగా డీఎస్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈవెంట్స్ మెయిన్స్ పరీక్షకు మధ్య మూడు నెలలు గడువు ఇవ్వాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమౌతా మని, అవసరమైతే సిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు కిరణ్, అశోక్, ప్రతాప్, మహేష్, మధు, జనార్ధన్, విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి చేపట్టి నిరుద్యోగం, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న నాయకులు, విద్యార్థులు

వేతనాలు పెంచమంటే అరెస్టులా..?

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నేతలు
- అంగన్‌వాడీల అరెస్టుకు నిరసనగా బేతంచెర్లలో ర్యాలీ

ప్రజాశక్తి - బేతంచర్ల

అంగన్వాడీ వర్కర్లకు పాలక ప్రభుత్వం వేతనాల పెంచమంటే నిర్బంధించి అరెస్టు చేయడం సరైంది కాదనిఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.షేభారాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య అన్నారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతన చట్టం అమలు చేయాలని ఈ నెల 25న చేపట్టిన చలో విజయవాడకు అంగన్‌వాడీలు వెళ్లకుండా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ మంగళవారం బేతంచెర్లలో యూనియన్ మండల నాయకురాలు ఎన్‌కె.నాగలక్ష్మి, ఎస్.గుల్జార్‌బిల నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా అంగన్‌వాడీలు చాలీ చాలని వేతనాలతో అటు ప్రభుత్వానికి ఇటు సమాజానికి అహర్నిశలు సేవలు అందిస్తున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మంచి ఆటపాటలతో పాటు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్న అంగన్వాడీలు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు వేతనంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తుంటే పాలక ప్రభుత్వాలు స్పందిం చకపోవడం పోగా కర్కశంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అమ్మ అన్నం పెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించడం సరైనది కాదన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సిఐటియు ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమాలు ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుమతి, రాజేశ్వరి, సుబ్బలక్ష్మి, రామ తులసి, భూలక్ష్మి, సరస్వతి, సరళ, శోభ రాణి, శివలక్ష్మి, మధురవాణి, మాణిక్య, వీణ, శ్రీదేవి, చంద్రకళ, సరోజమ్మ, దయామని, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

భూ సర్వేను పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి - రుద్రవరం

భూ సర్వేను తనిఖీ చేస్తున్న జెసి

మండలంలోని టి.లింగం దిన్నె గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రకారం కొలతలు వేసి సరిహద్దులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందుకోసం 40 మంది లేబర్ నాలుగు టీములతో అధికారులు గ్రామానికి సంబంధించి 2090 సరిహద్దు రాళ్లను 700 మంది రైతుల పొలాల దగ్గర పాతుతారని తెలిపారు. ఇప్పటికే సరిహద్దులు ఏర్పాటు చేసి రాళ్లను పాతుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే 90 శాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించామన్నారు. ఆయన వెంట తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, విఆర్ఓ పుల్లయ్య, గ్రామ సర్వేయర్లు, సిబ్బంది ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లు

పకడ్బందీగా నిర్వహించండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్య చికిత్స అందించడమే ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం చాబోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుండి నిర్వహించే జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గుర్తించిన లోటుపాట్లను సరి చేసుకొని వైద్య సేవలు అందించిందేకు వీలుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి స్థానిక వైద్య సిబ్బందికి అందజేశారని, ఈ మేరకు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో సంబంధిత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలున్న వారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు టోకెన్ నంబర్లు ఇస్తారన్నారు. రోగులకు ఎవరికైనా పెద్ద చికిత్సలు అవసరమైతే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్వర్క్, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని సూచించారు. సంబంధిత వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 30 రోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ నెల 30 నుండి గ్రామాల్లోని వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌తో పాటు, పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి రామనాథం, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జప్రూళ్ల, ఎంపిడిఒ సుగుణశ్రీ, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి నిర్మల, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయోగాత్మకంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

వైద్య సిబ్బంది కి సూచనలు ఇస్తున్న కలెక్టర్

శ్రీశైలంలో 15 నుండి దసరా మహోత్సవాలు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

మాట్లాడుతున్న ఇఒ పెద్దిరాజు

శ్రీశైల క్షేత్రంలో అక్టోబర్ 15వ తేదీ నుండి దసరా మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు తెలిపారు. విజయ దశమిని పురస్కరించుకొని జరగనున్న దసరా మహోత్సవాల్లో ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ఉత్సవాలలో స్వామి అమ్మవార్లకు జరిపించాల్సిన కైంకర్యాలు, వాహన సేవలు, అమ్మవారికి నవదుర్గ అలంకారాలు, భక్తులకు కల్పించాల్సిన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ స్థలాలు, దర్శనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవస్థానం ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో దసరా మహెూత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. భక్తులు ఉత్సవాలను వీక్షించేందుకు గంగాధర మండపం వద్ద ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉత్సవాలలో స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఉత్సవాలలో ప్రతిరోజు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, నందికోలు సేవ, తప్పేట చిందు మొదలైన జానపద కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉండదని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. క్షేత్ర పరిధిలో ఉన్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలన్నారు. ఉత్సవాలలో సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లో, క్యూ కాంప్లెక్స్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని, మంచి నీరు, అల్పాహారం, బిస్కెట్లు అందజేయాలని తెలిపారు. ఉత్సవాలలో ఉత్సవ విశేషాలు తెలియజేసే విధంగా తగిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలలో కూడా ఉత్సవ విశేషాలు గురించి ప్రచారం చేయాలని సూచించారు.

అన్న ప్రసాద పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానం భక్తుల కోసం చేపట్టిన నిత్య అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం హైదరాబాద్‌కు చెందిన ఇందిరకుమారి రూ. లక్ష విరాళంగా దేవస్థానం పర్యవేక్షకులు సి. మధుసూదన రెడ్డికి మంగళవారం అందజేశారు. దాతకు శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్

చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- వ్యకాసం, కెవిపిఎస్ నేతలు డిమాండ్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.రామదాసు, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గయ్య, ఎస్సీ, ఎస్టీ ఆర్టీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శీలయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయంకోసం ఈ నెల 29న విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని వ్యకాసం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దళితుల రక్షణ యాత్ర జీపు జాతా మంగళవారం ఆత్మకూరు పట్టణానికి చేరుకుంది. ముందుగా పాత బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. అనంతరం నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగారిచే 41 సిర్‌పిసిని రద్దు చేయాలన్నారు. దళిత, గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలన్నారు. కోనేటి రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని, మిగులు భూములు పేదలకు పంచాలన్నారు. డప్పు, చర్మ కళాకారులకు పింఛన్ రూ.5 వేలకు పెంచాలన్నారు. స్మశానంలో పని చేస్తున్న కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంజీవరాయుడు, ప్రజా సంఘాల నాయకులు పాతకోట భాస్కర్, నక్క సంపత్, ఎన్ స్వాములు, బాలయ్య, శివమ్మ, మాభాష, వీరన్న, రామ నాయక్, రణధీర్, మల్లె ఎలీషా, పాతకోట రమేష్, శివ నాయక్, శ్రీను నాయక్, గణపతి, వడ్డరామాపురం వెంకటేశ్వర్లు, కేశవులు, బుజ్జి, నాగేంద్రబాబు, ప్రజానాట్యమండలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు అత్యధికంగా పెరిగాయని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు రంగమ్మ, కార్యదర్శి రామదాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. దళిత రక్షణ యాత్ర జీపు జాతా పాములపాడుకు చేరుకుంది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందని, లక్షలాది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. నేటికీ గ్రామాలలో దళితులు చనిపోతే పూడ్చేందుకు స్మశానం కూడా లేదన్నారు. ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నను విజయవంతం చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, వ్యకాసం జిల్లా నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి సుధాకర్

భూములు చూపకపోతే ఆత్మహత్యలే శరణ్యం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరు మండల కేంద్రంలో 40 దళిత కుటుంబాలకు, 6 బిసి కుటుంబాలకు 1996లో అలగనూరు గ్రామ పొలిమేరలో పట్టాలు, పాసు బుక్కులు ఇచ్చారని, ఇంతవరకు భూములు చూపలేదని, తక్షణమే భూములు చూపకపోతే లబ్ధిదారులకు ఆత్మహత్యలే శరణ్యమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు దళితులకు, బిసిలకు భూములు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వ్యకాసం జిల్లా నాయకులు టి.ఓబులేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడుతూరు గ్రామానికి చెందిన ఎస్‌సి, బిసి 45 కుటుంబాలకు 1996లో అలగనూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు 596 ఖాతా నెంబరు మీద మంజూరయ్యాయని చెప్పారు. అయితే నాటి నుండి నేటి వరకు భూములు చూపలేదని తెలిపారు. భూములు చూపించాలని వ్యకాసం ఆధ్వర్యంలో రిలే దీక్షలు, అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్న దళితులపై వివక్ష చూపుతున్నారు తప్ప పట్టించుకునే నాధుడు కరువయ్యారని తెలిపారు. ఎన్నికల సమయంలో దళితుల ఓట్ల కోసం వస్తారు తప్ప ఏ ప్రజాప్రతినిధి కూడా సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను కలెక్టర్, ఆర్డిఓ, నందికొట్కూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినా ఈ రోజు రేపు అంటూ కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు తప్ప పరిష్కరించడం లేదని చెప్పారు. తక్షణమే లబ్ధిదారులకు భూమి చూపించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ప్రకాష్ బాబు దీక్షా శిబిరం దగ్గరికి వచ్చి వివరాలు మొత్తం సేకరించి శనివారంలోపు కలెక్టర్‌కి పంపిస్తానని హామీ ఇవ్వడంతో రిలే దీక్ష విరమించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి భూములు చూపకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రైతులు సుజ్ఞానం, తిరుపతయ్య, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రాముడు, జయరాముడు, ఏసన్న, దీక్షలో కూర్చున్న వారు మహిళలు, దేవమ్మ, వెంకటమ్మ, లక్ష్మీదేవి, మద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌తో చర్చిస్తున్న నాయకులు

చౌడేశ్వరి దేవస్థానం హుండీ కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపును దేవదాయ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి, ఆలయ ఈవో రామానుజన్ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నగదు 22 లక్షల 10 వేల 850, 22 గ్రాముల 500 మిల్లి గ్రాముల బంగారం, 535 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ మొత్తం 2 నెలల 15 రోజుల్లో భక్తులు చెల్లించుకున్నవి లెక్కించగా వచ్చినట్లు చెప్పారు. ఆలయ సిబ్బంది, కోవెలకుంట్ల, నంద్యాల శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

ప్రధాన రహదారిపై పడిన గుంత

ఆదమరిస్తే.. ప్రమాదమే..

- రహదారి మధ్యలో గుంత
- ద్విచక్ర వాహనదారులూ జరభద్రం

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం జూటూరు గ్రామ సమీపంలో కర్నూల్ నుండి అమరావతికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గోతి(గుంత) ఏర్పడింది. ఈ గుంత ద్విచక్ర వాహనదారులకు పెను ప్రమాదంగా మారింది. ఏ మాత్రం ఆదమరిచినా తీవ్ర గాయాలయాలు, ప్రాణాలు పోయే అవకాశం లేకపోలేదు. అతి వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులు ఈ గోతిలో పడితే ప్రమాదం బారిన పడాల్సిందే.. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరగకుండా గుంతను పూడ్చివేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

గుంతలు పూడ్చి ప్రమాదం జరగకుండా చూడాలి

- జూటూరు గ్రామ నాయకులు నాయని మధుసూదన్ రావు

కర్నూల్ నుండి అమరావతి వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. రాత్రి సమయంలో అతి దగ్గరకు వచ్చిన తర్వాత గుంత కనపడినా ప్రయోజనం లేకుండా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

ఇఒపిఆర్‌డిగా టి.శ్రీనివాస శర్మ

ప్రజాశక్తి - రుద్రవరం

ఇఒఆర్‌డి శ్రీనివాస శర్మ

రుద్రవరం మండల ఇఒపిఆర్‌డిగా టి.శ్రీనివాస శర్మను నియమితులయ్యారు. మంగళవారం ఎంపీడీవో మధుసూదన రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలం ఈవోపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఆళ్లగడ్డలోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస శర్మకు ప్రమోషన్ కల్పించి రుద్రవరం మండలానికి నియమించడంతో ఆయన ఈ రోజు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

కలిసికట్టుగా పని చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు : అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేసి బండి ఆత్మకూరు మండలాన్ని ప్రగతి పథంలో నడిపించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపిటిసిలు, అధికారులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులు శాఖల వారిగా ప్రగతిని సమావేశంలో చదివి వినిపించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రాగాల రమణ, ముంతల మధురాణి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తహసిల్దార్ రవికుమార్, ఈవోపిఆర్డి శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ సక్రమంగా చేయాలి

ప్రజాశక్తి - పగిడ్యాల : నిరుపేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలని సిపిఐ మండల నాయకులు అబ్దుల్ మజీద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేషన్ దుకాణాల్లో బియ్యం తప్ప మిగతా సరుకులు పంపిణీ చేయడం లేదన్నారు. బయట మార్కెట్లో కంది బ్యాళ్లు, గోధుమలు, మంచి నూనె ధరలు భారీగా పెరిగాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా కంది బ్యాలు, గోధుమలు, రాగులు, జొన్నలు, పామ్ ఆయిల్ వంటి వస్తువులను తక్కువ ధరకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ భారతికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాంద్ బాషా, ముర్తుజావలి, ఖాజా హుస్సేన్, వెంకటేశ్వర్లు, అచ్చన్న, బండ్ల శాలుమియా, రహిమాన్, ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

తైక్వాండోలో ప్రతిభ కనబరచాలి

- నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల : తైక్వాండోలో మంచి ప్రతిభ కనబరచి బేతంచెర్లకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి తెలిపారు. మంగళవారం బేతంచెర్ల పట్టణం శేషారెడ్డి హైస్కూల్లో తైక్వాండోలో శిక్షణ పొంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి షీల్డ్ ప్రశంసా పత్రాలను కైవసం చేసుకున్న చిన్నారులు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో ఏ పని అయినా సాధన చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, అప్పుడే విజయం సొంతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు, చిన్నారులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం..

- చిన్నారులపై, వాహనదారులపై దాడులు
- నియంత్రణ చర్యలు శూన్యం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. కుక్కల బెడదతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చిన్నారులపై తరచూ దాడులు చేస్తూనే ఉన్నాయి. చిన్నారులను ఒంటరిగా బయటికి పంపలేని పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఉన్నారు. కుక్కల బెడద నివారించాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలలో కౌన్సిలర్లు చర్చించగా అప్పటికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు ప్రకటించడమే కానీ నివారణ చర్యలు శూన్యం.

నందికొట్కూరు కాలేజీ రోడ్డులో రాత్రివేళ వెళ్తున్న ద్విచక్ర, ఆటో వాహనాల వెంట కుక్కలు వెంట పడుతున్నాయి. వాహనాలతో పాటు పరిగెత్తుతూ కరిచేందుకు ప్రయత్నిస్తున్నాయి. విజయ వాణి స్కూలు, మారుతి నగర్, నీలి షికారి పేట, ఏబీఎం పాలెం, సిఎస్ఐ పాలెం, శాంతి థియేటర్, శ్రీరామ థియేటర్ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఎక్కడ కుక్కలు కరుస్తాయోనని వేగం పెంచి తప్పించుకునే ప్రయత్నంలో కొందరు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులకు గాను ఒక్కొక్క వీధిలో 50కి పైగా ఊర కుక్కలు ఉన్నాయి. పట్టణం అంతా దాదాపు 1500 పైగా వీధి కుక్కలు ఉన్నాయి. కుక్కల దాడితో గాయపడిన క్షతగాత్రులు వ్యాక్సిన్ కోసం ప్రభుత్వ వైద్యశాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. తగినంత వ్యాక్సిన్ అందుబాటు లేక పలువురు ఇబ్బందులు పడుతున్నారు. బయట మార్కెట్లో వ్యాక్సిన్ కొనుగోలు చేయాలంటే రూ.500 వరకు ఉంటుంది. కచ్చితంగా ఐదు టీకాలు వేయించుకోవాల్సి ఉండడంతో పేదలు ఆర్థిక భారం భరించలేక ప్రభుత్వ వైద్యశాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్న సమయంలోనే వెళ్లి వేయించుకుంటున్న పరిస్థితి నెలకొంది. కుక్కల మంద రహదారులపై అడ్డదిడ్డంగా పరిగెత్తడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం మొక్కుబడిగా అక్కడక్కడ కుక్కలు పట్టుకొని అడవిలో వదిలేస్తున్నారు. కుక్కల్ని పట్టుకుంటున్నారని జంతు ప్రేమికుల్లో ఓ వ్యక్తి బ్లూ క్రాస్‌ను ఆశ్రయించాడనే కారణంతో కుక్కలను పట్టడం లేదని అధికారులు చెబుతున్నారు. కుక్కలను పట్టుకోలేకపోయి నప్పుడు వాటి ఉత్పత్తి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కానీ ఇక్కడ అధికారులు ఆ ప్రయత్నం చేయడం లేదు. వీధి కుక్కలను ఇలాగే వదిలేస్తే బయటకు రాలేని స్థితి దాపురిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కల నివారణ మున్సిపల్ అధికారులు సంబంధిత పశు వైద్యాధికారులతో సంప్రదించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్థలం కేటాయింపు పత్రాలను ఇస్తున్న దృశ్యం

నిత్యాన్నదాన సత్రాలకు స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో నిత్యాన్నదాన సత్రాలకు స్థలం కేటాయింపు చేశారు. అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ చేతుల మీదుగా 12 కులాల సంస్థలకు నిత్యాన్నదాన సత్రాల ఏర్పాటుకు స్థలాన్ని ఏర్పాటు చేస్తూ ఇచ్చిన ఆమోద పత్రాన్ని మాజీ ఎంపీ గంగుల సమక్షంలో మంగళవారం అందజేశారు. 12 సంవత్సరాల క్రితం పలు కులాలకు సంబంధించిన సంస్థలు నిత్యాన్నదాన సత్రాలకు స్థలాన్ని కేటాయించాలని పీఠాధిపతుల వారి దృష్టికి తీసుకెళ్లారు. మాజీ ఎంపీ గంగుల పీఠాధిపతితో మాట్లాడి ఆ కుల సంస్థలకు అంగీకార పత్రాలను అహోబిల మఠంలో పీఠాధిపతి చేతుల మీదుగా అందజేశారు. కుల సంస్థల ప్రతినిధులు నిబంధనలకు లోబడి సత్రం ఏర్పాటు చేసుకుంటామని పీఠాధిపతికి విన్నవించి ధన్యవాదాలు తెలుపుకున్నారు. రాబోయే బ్రహ్మోత్సవాల సమయానికి సత్రాలు ఏర్పాటు కావాలని పీఠాధిపతి వారిని ఆదేశించారు. ప్రతిరోజు నిత్యాన్నదానం జరగాలని, రాబోయే రోజుల్లో అహోబిల మఠం తరపున నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తామని పీఠాధిపతి తెలిపారు. కార్యక్రమంలో గంగుల భరత్ రెడ్డి, సర్పంచ్ నాసారి వీరమ్మ, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సులో ప్రయాణించి బహుమతులు గెలుచుకోండి : డిపో మేనేజర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల డిపో నుండి నంద్యాల, రుద్రవరం రూటులలో తిరిగే బస్సులలో ప్రయాణికులు ప్రయాణించి బహుమతులు పొందాలని ఆర్టీసి డిపో మేనేజర్ గంగాధర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రూటులో ప్రయాణం చేసిన వారు టికెట్ వెనకాల పేరు, అడ్రస్, సెల్ నంబరు రాసి బస్సులో వున్న గిఫ్ట్ స్కీమ్ బాక్స్‌లో వేయాలని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి టికెట్లను బయటకు తీసి లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ స్కీమ్ ఈ నెల 27 నుండి అమలవుతుందని తెలిపారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - పాములపాడు

లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రామ్ నాయక్, రణధీర్, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వామన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాములపాడులో ఆటో కార్మికుల సమావేశం పరమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక బతుకుతెరువు కోసం ప్రైవేటు ఫైనాన్స్‌లో ఆటోలు తెచ్చుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఆటో కార్మికులపై ఓవర్ లోడ్ పేరుతో వేధింపులకు గురి చేస్తూ వేలకు వేలు ఫైన్లు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతున్నాయని, మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.10 వేలు ఇవ్వాలన్నారు. ఫైనాన్సర్ల వేధింపులు ఆపాలని, వడ్డీ మాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శ్రీను, కిషోర్, రామకృష్ణ, చంద్ర శేఖర్, శాలు బాషా, ఖాదర్, రాజు, వినోద్ కుమార్, రాజేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు రామ్ నాయక్

మదన్ మోహన్ రెడ్డి మృతి బాధాకరం : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు యన్నం మదన్ మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో మదన్ మోహన్ రెడ్డి మృతదేహానికి బీసీ ఇందిరా, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ మదనమోహన్ రెడ్డి కుటుంబానికి బిసి కుటుంబం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆమె వెంట టిడిపి నాయకులు కాట్రేడ్డి మల్లికార్జున రెడ్డి, మాజీ సర్పంచులు రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

మదనమోహన్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ ఇందిరా

ఎస్‌ఆర్‌బిసి కాల్వలో యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండలంలోని గడ్డమేకుల గ్రామ సమీపాన ఉన్న ఎస్ఆర్బిసి కాలువలో యువకుడి మృతదేహం లభ్యమయినట్లు ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. ఎఎస్ఐ మాట్లాడుతూ బనగానపల్లె పట్టణానికి చెందిన గట్టు మధుశేఖర్ వాలంటరీగా పని చేస్తున్నాడని, ఈ నెల 24న బనగానపల్లె పట్టణంలోని కొండపేట ఏరియాలో ఉన్న మౌలాలి స్వామి దర్గా వెనుక భాగాన ఉన్న ఎస్ఆర్బిసి కాలువలో దిగి కాళ్లు కడుక్కుంటూ జారి పడ్డాడని తెలిపారు. మధు శేఖర్‌కు ఈత రాకపోవడంతో కొట్టుకుపోయాడని చెప్పారు. యువకుడి తండ్రి గట్టు మద్దిలేటి, బంధువులతో కలిసి కాలువ వెంట గాలించారన్నారు. గడ్డ మేకల పల్లె గ్రామ సమీపాన ఉన్న ఎస్ఆర్బిసి కాలువలో మధు శేఖర్ మృతదేహాన్ని బయటికి తీసినట్లు తెలిపారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

క్రీడల్లో రాణించాలి : ఎంఎ.రషీద్

ప్రజాశక్తి - ఆత్మకూర్ : క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రషీద్, వైసిపి అధ్యక్షులు సయ్యద్ మీర్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో హెచ్ఎం నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దేవానంద్ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ అండర్-14, 17 బాల బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలంటే ఆత్మకూరు పట్టణానికి పుట్టినిల్లు అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో అనేకమంది ఉన్నారన్నారు. ఆత్మకూరు పేరును క్రీడల్లో మరింత ఉన్నత స్థానానికి చేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత క్రీడాకారులదే అన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, సుదర్శన్, ఓబులేసు, నాగరాజు, శివలింగ, మహేశ్వరి బాయ్, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

క్రీడా కారులను అభి నందిస్తున్న ఎం.ఎ.రషీద్

క్రీడా సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి : పాఠశాలలో క్రీడాభివృద్ధికి సమగ్ర శిక్షా అభియాన్ సరఫరా చేసిన క్రీడా సామాగ్రిని ఎంఇఒలు అనురాధ, న్యాంతుల్లాలు మంగళవారం పంపిణీ చేశారు. చాగలమర్రిలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద మండలంలోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, 5 ప్రాథమికోన్నత, 33 ప్రాథమిక, ఒక కస్తూరిభా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు హ్యాండ్‌బాల్, త్రోబాల్, వాలీబాల్ తదితర క్రీడల సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శేషాద్రి, పిడి దాదాపీర్, పిఈటిలు భారతి, ఎంఎవి సుమన్, శ్రీనాథరెడ్డి, మాబుసేన్, అమీర్‌ఖాన్, వలి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులు నాగేశ్వర్ రెడ్డికి విరాళం అందజేస్తున్న దృశ్యం

స్ఫూర్తి అనాథాశ్రమానికి విరాళం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్ళగడ్డలో నిర్మిస్తున్న స్ఫూర్తి అనాథాశ్రమానికి తమవంతు సహాయంగా ఇండియన్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, పిల్లలు రూ. 15 వేలు చందాల రూపంలో వసూలు చేసి స్ఫూర్తి ఫౌండర్ నాగేశ్వరరెడ్డికి ఇండియన్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం దస్తగిరి, వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్ రెడ్డిలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి ఇండియన్ గ్లోబల్ స్కూల్ పిల్లలకూ, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి అనాథాశ్రమంలోని అనాథ పిల్లల కోసం ఆళ్లగడ్డలో కొత్తగా నిర్మించబోయే శాశ్వత భవన నిర్మాణముకు సహకరించాలని కోరారు. మానవతా దృక్పథంతో దాతలు ముందుకొచ్చి సిమెంట్, కడ్డీలు, ఇసుక, మట్టి, రాళ్ళు, ఇటుకలు అందించాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ నంబరు 9849371537 కు సంప్రదించాలన్నారు.

29న పాణ్యంలో స్పందన

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈ నెల 29న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాన్ సామూన్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ దస్తగిరి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దిగువ అహోబిలం హుండీ ఆదాయం రూ.16.05 లక్షలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో మంగళవారం హుండీ కానుకల లెక్కింపు జరిగింది. రూ. 16 లక్షల 5 వేల 932 ఆదాయం వచ్చినట్లు జిపిఎ సంపత్ తెలిపారు. పావన క్షేత్రానికి సంబంధించి రూ. 3,35,445 హుండీ ద్వారా లభ్యం అయిందన్నారు. కార్యక్రమంలో ఓ ఎస్ డి శివప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తనుశ్రీ స్కూల్ గేమ్స్ లో అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సోమశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థిని తనుశ్రీ త్వరలో కర్నూలులో జరిగే అండర్-14లో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నంద్యాల సురేంద్రరెడ్డిని, విద్యార్థిని తనుశ్రీలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వార్డులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, డ్రెయినేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీసా మున్సిపల్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ పురంధర్, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట దాస్‌తో కలిసి ఆమె పర్యటించారు. డ్రెయినేజీ, మురికి కాల్వల పరిస్థితిని ఆమె పరిశీలించారు. ఈ వార్డులో కచ్చ కాల్వ ఏర్పాటుకు చర్య లు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఇంజనీర్ రమణ మూర్తి, డిఈఈలు జయభారత్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఏఈ హిమ బిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కార్డులను అందజేస్తున్న చైర్మన్, కౌన్సిలర్

బకాయిలు చెల్లించని పొదుపు సంఘాలపై చర్యలు

- సెర్ప్ రాష్ట్ర జూనియర్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - మహానంది

పొదుపు లక్ష్మి గ్రామైక్య సంఘాలు బకాయిలు చెల్లించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని సెర్ప్ రాష్ట్ర జూనియర్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం మండల ఐక్య సంఘం పొదుపు భవనంలో ఎస్ఎస్‌సి సబ్ ప్లాన్ కింద రుణాలు పొందిన సంఘాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తమ్మడపల్లె నవోదయ గ్రామ సంఘం రూ. 6.50 లక్షలు, గాజులపల్లెలోని సూర్య గ్రామీక సంఘం రూ. 2.95 లక్షలు నిధులు పక్కదారి పట్టినట్లు గుర్తించామన్నారు. తిమ్మాపురంలోని మధుర సంఘం, ఆర్ఎస్ గాజులపల్లిలోని ఆదర్శ సంఘంతో పాటు మరికొన్ని గ్రామాల్లోని సంఘాలు రూ. 50 వేల లోపు నగదు పక్కదారి పట్టినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. వసూలు చేయాలని మండల ఏపీఎం శ్రీనివాసలను ఆదేశించారు. మండలంలోని గ్రామైక్య సంఘాలకు రూ .45 లక్షలకు పైగా ఎస్ఎస్‌సి సబ్ ప్లాన్ కింద సభ్యుల జీవనాభివృద్ధికి రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఏపిఎం శివ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసులు

పిహెచ్‌సిలో ప్రసవ, వార్డు గదులు ప్రారంభం

నూతన గదిని ప్రారంభిస్తున్న నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రసవ, వార్డు భవనాలను వైద్యులు టి.వినోద్ కుమార్, యమునా, వైసిపి మండల సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. అనంతరం చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ప్రసవ, వార్డులను ఏర్పాటు చేయటం వలన మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వైద్యులు మాట్లాడుతూ మాతా శిశు మరణాలను తగ్గించుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ప్రసవ, వార్డు భవనాలను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్, ఉప్పలపాడ, కొండమనాయన పల్లె, జూనుంతల సర్పంచులు, పబ్లిక్ హెల్త్ నర్స్ మల్లీశ్వరి, హెల్త్ సూపర్వైజర్స్ వేణుగోపాల్ రాజు, దానమ్మ, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
Prl. JUNIOR CIVIL JUDGE
AT: Nandyal
IA No: 2793 OF 2023
IN
OS No: 611 OF 2021

Between:
Anakali Padmavathi and 2 others
...Petitioners/Plaintiffs
AND
Anakali Ramadevi (Defendent No.3) aged about 39 years D/o A.Thirupalu@china Thirupalaiah hindu , agriculturist R/o H,No :5-18 B.C. colony Gadivemula village and Mandal Nandyal district pin:518 508.
And 4 others.
...Defendants/Respondents

To,
Defendant no:3
Please take summons/notice that, The Plaintiff/Petitioner filed the above Suit for partition cum null and void not to alienate to restraining the respondents/defendants on their behalf of, in above Suit The respondents/defendants necessary to attend the above case or through your counsel can make any objections. If you failed to attend the court on 20-10- 2023 time with in 10:30 AM, otherwise matter will be heard and decide in your absence.

// BYORDER OF THE COURT//

Y. Randeep kumar reddy
advocate
Srinivasa complex office No .116
Nandyal, Nandyal district
Cell 9052067676
Pin:518502.

మహారాజ శ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No:3/2022 in O.S.No: 199/2016

ఇంజేటి శివకుమార్ రెడ్డి. ...D.Hr
V/s
కరవాడి మాదవరెడ్డి. ...J.Dr

వేలం ప్రకటన

పై E.P. నెంబర్‌లో J.Dr తాలుకా షెడ్యూలు స్థిరాస్తిని E.P. మొత్తం రాబట్టు కొనుటకు 03-10-2023వ తేదిన వేలం ద్వారా విక్రయించుటకు గౌ॥ కోర్టు వారు నిర్ణయించినారు. కావున ఆసక్తికలిగిన వేలం దారులు 03-10-2023వ తేదిన ఉదయం 10.30 ని॥లకు కోర్టు వారి ఎదుట హాజరు అయి వేలంలో పాల్గొనవచ్చును.

SCHEDULE

Landed Property Situates in Kurnool District, Now at Nandyal District, Nandyal Regd. District, Allagadda Sub-Regn Within the Grama Panchayath Limits Of Allagadda With the following particulars :-

Sy.No.: 267/1B2A, 267/3, 268/A1, 268/A2, 268/B,
Extent :- A.C 1291.5 Sq Yards.

BOUNDARICS:
East : Panchayath Road
West : House Bearing No.8-9-20/11, of G.J.Danam
North : Panchayath Road
South : Sandhu Rastha

MEASUREMNTS :
EAST - WEST - 205 Feet
NORTH - SOUTH - 63 Feet

ఆమినా వాల్యు RS: 2 కోట్ల రూపాయలు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 03-10-2023

ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,
సి.జి.ఓబులేసు,
D.Hr అడ్వకేట్స్,
కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా.

ఓటమి భయంతోనే బాబును అరెస్టు చేశారు

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాబోయే ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదని సర్వేలు తేల్చేశాయని, ఆ భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆరోపించారు. బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ఆత్మకూరులో 14వ రోజు చేపట్టిన రిలే నిరాహారదీక్షకు ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అవినీతి కేసుల్లో జగన్‌ను అరెస్ట్ చేస్తే అధికారులు సైతం జైళ్లకు వెళ్లారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. దీక్షలో కంచర్ల సత్యనారాయణ చౌదరి, భరత్ ద్వాజ శర్మ, శంకర్ శర్మ, శరత్, శాబుద్దీన్, ఖాజా, ఆన్సర్, రమణ, బాషా, నాగరాజు, శేఖర్, అన్నారపు శంకర్ రెడ్డితో పాటు పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, నాగుర్ ఖాన్, రమూర్తి, రవీంద్రా బాబు, రమేష్ గౌడ్, వెంకట్రావు, న్యామతుల్లా, రామకష్ణ, సుబ్బా రాజు, సతీష్, మున్నా, రహంతుల్లా, గౌస్, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : టిడిపికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారని టిడిపి బనగానపల్లె నియోజకవర్గం పరిశీలకులు బాజీ చౌదరి విమర్శించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయ సమీపంలో టిడిపి వడ్డెర సంఘం నాయకులు పలుకూరు శంకర్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి, కాట్రేడ్డి మల్లికార్జునరెడ్డిలు సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, మిట్టపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు టిప్ టాప్ కలాం ఖాదర్ భాష పాల్గొన్నారు. **నందికొట్కూరు :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక నిరాహారదీక్షలు 13వ రోజు చేపట్టారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి దీక్షకు మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజ్ కార్యదర్శి జయసూర్య, నాయకులు మర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : దీక్షల్లో కూర్చున్న వారికి సంఘీభావం తెలుపుతున్న